మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

డిసెంబరు, 2022 సంపుటి 12 , సంచిక 7

www.namastenri.net




సిద్దిపేటలో 'తానా' చైతన్య స్రవంతి 11వ పేజీలో...





నాట్స్ సేవా కార్యక్రమాలు 9వ పేజీలో...



గుజరాత్‌లో ఫలించిన మోదీ ఆకర్షణ... 3వ పేజీలో...



మీనాక్షి చౌదరి కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు..! 12వ పేజీలో...



బాలయ్య-అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ ప్రారంభం 12వ పేజీలో...



ఎర్రకోటపై గులాబీ జెండా రెపరెపలాడాలి... 5వ పేజీలో...


Invest in your Hyderabad
The best time is now!
30 YEARS OF TAKING LIVES FORWARD
Dollar to Rupee values are at a historic low and Hyderabad's residential real estate is witnessing the highest appreciation across India.
SRI ADITYA
HOMES PRIVATE LIMITED
Taking lives forward!
Owing to the global pay parity on rise, more NRIs are now moving back to India, expecting a continuity in lifestyle and amenities.
Interest rates in the US are increasing and are now on part with Indian interest rates. But the rate and pace of appreciation of Indian real estate holdings are far superior than that of the USA.
Where Luxury Turns into An everyday Experience
3BHK Ready-to-move-in Apartments
@ O.U. Colony, Shaikpet
Starting at 1.5 Cr
6 Towers | 6 Acres | 1770 - 2390 Sft
522 Units | GHMC Approved
ADITYA ATHENA
81519 99639
Come Home To your private Space
An extraordinary enclave of
23 Limited Edition Villas
Ensconced in the lap of nature at
MANCHIREVULA
ADITYA SANCTUM
The Grand Life Inspired by the Rare breed
An Awe Inspiring Premium 3BHK Gated Community
@ JUBILEE HILLS
80 Units only | 1.5 Acre
G+20 Floors | 3299 - 4000 Sq. Ft
LE GRANDIOSE
Office address : # 8-2-332/8/A, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034
www.adityahomes.com
040-23558673

# గుజరాత్‌లో ఫలించిన మోదీ ఆకర్షణ...మరోసారి బిజెపికే పగ్గాలు

గుజరాత్లో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న బీజేపీకి ఈసారి ఓటమి తప్పదని అందరూ భావించినప్పటికీ ప్రజలు మాత్రం తమకు నరేంద్రమోదీకి మించిన నాయకులు లేదంటూ బిజెపికే మరోసారి పట్టం కట్టారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వ్యూహాలు మంచి ఫలితాన్నే ఇచ్చాయి. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తగ్గించుకునేందుకు వారు అనుసరించిన వ్యూహాలు ఫలించి విజయాన్ని అందించాయి. రాష్ట్రంలో బిజెపి కొత్త చరిత్ర సృష్టించింది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌ను, తానే ప్రత్యామ్నాయమంటూ బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీని మట్టికరిపించింది. ఏకంగా 53 శాతం ఓట్లు ఒడిసిపడుతూ 182 అసెంబ్లీ స్థానాలకు గాను 156 సీట్లను సొంతం చేసుకుంది. నాలుగింట మూడొంతులకు పైగా మెజారిటీ సాధించింది. 1995 నుంచి అధికారంలో ఉన్న బీజేపీకి ఇది వరుసగా ఏడో విజయం! తద్వారా పశ్చిమబెంగాల్లో సీపీఎం కూటమి సాధించిన ఏడు వరుస విజయాల రికార్డును బీజేపీ సమం చేసింది. కాంగ్రెస్ కేవలం 17 సీట్లతో రాష్ట ఎన్నికల చరిత్రలో అత్యంత ఘోరమైన పరాజయం చవిచూసింది. ఒక్క చాన్సంటూ కేజ్రీవాల్ రాష్ట్రమంతా కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఆప్‌కు దక్కింది ఐదు స్థానాలే! గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల బరిలో బీజేపీతో పాటు కాంగ్రెస్, ఆప్ పోటాపోటీగా తలపడటం తెలిసిందే. డిసెంబర్ 1, 5 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరిగింది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి గట్టి పోటీ ఇస్తూ 77 సీట్లు నెగ్గిన కాంగ్రెస్ ఈసారి పూర్తిగా చేతులెత్తేసింది. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి ప్రచారం చేసిన రాహుల్‌గాంధీ ఈసారి జోడో యాత్ర కారణంగా దూరంగా ఉండటం, ప్రియాంక కూడా హిమాచల్‌తో పోలిస్తే గుజరాత్‌ను పెద్దగా పట్టించుకోకపోవడం ఆ పార్టీ అవకాశాలను మరింతగా దెబ్బ తీశాయి. పులిమీట పుట్రలా ఆప్ కూడా హస్తం పార్టీని బాగా దెబ్బ తీసింది. ఆప్, మజ్లిస్ కలిసి మైనారిటీ ఓట్లను కూడా చీల్చడం బీజేపీకి మరింత కలిసొచ్చింది. ఆప్‌కు కూడా ఘోర పరాజయమే మూటగట్టుకుంది. పార్టీ సీఎం అభ్యర్థి ఇసుదన్ గాఢ్వీతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు తదితరులంతా ఓటమి పాలయ్యారు. 2017లో దెబ్బ తీసిన పాటిదార్ల ఉద్యమం, జీఎస్టీపై వ్యాపారుల కన్నెర్ర వంటి సమస్యలేవీ లేకపోవడంతో ఈసారి బీజేపీ జైత్రయాత్ర నిర్నిరోధంగా కొనసాగింది.

ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ (60) అహ్మదాబాద్‌లోని ఘాట్‌లోడియా స్థానం నుంచి 1.92 లక్షల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. సీఎంగా ఆయనే కొనసాగనున్నారు. డిసెంబర్ 12న ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

దేశంలోని మిగతా అన్ని రాష్ట్రాల మాదిరిగానే గుజరాత్‌లో కూడా సామాన్యుల్లో చాలా అంశాలపై తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ధరల పెరుగుదల మొదలుకుని నానా రకాల సమస్యలతో వాళ్లు కూడా సతమతమవుతూనే ఉన్నారు.



ముఖ్యంగా రాష్ట్రానికి వెన్నెముకగా భావించే పాడి పరిశ్రమపై ఆధారపడ్డ అసంఖ్యాకులు ద్రవ్యోల్బణం దెబ్బకు లాభాలు సన్నగిల్లి అల్లాడుతున్నారు. వారంతా దీన్ని రాష్ట్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యంగానే చూశారు. సంపన్న సూరత్ వస్త్ర వ్యాపారుల నుంచి మధ్య గుజరాత్‌లోని నిరుపేద పొగాకు రైతుల దాకా అందరిదీ ఇదే వ్యథ, ఇదే అభిప్రాయం. అయినా సరే, బీజేపీకి ఓటేయడం మినహా మరో మార్గం లేదన్న భావన వారిలో ప్రబలంగా వ్యక్తమవడం విశేషం! 27 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉన్నా ప్రభుత్వ వ్యతిరేకత కన్పించకపోవడం మరో విశేషం. ఇందుకు మూడు కారణాలు ప్రధానంగా కన్పిస్తున్నాయి. హిందూత్వ నినాదం, ప్రధాని మోదీ మేజిక్, విపక్ష ఓటులో చీలిక. ఈ మూడూ కలగలిసి బీజేపీకి కళ్లు చెదిరే విజయం కట్టబెట్టాయి.

సీఎంగా 13 ఏళ్లు గుజరాత్‌లోనూ, పీఎంగా ఎనిమిదేళ్లుగా కేంద్రంలోనూ తిరుగులేని నాయకునిగా మోదీ సాధించిన పేరు ప్రఖ్యాతులు కూడా ఈసారి ఫలితాలను బాగా ప్రభావితం చేశాయి. ముఖ్యంగా తటస్థ, ఎటూ నిర్ణయించుకోలేని ఓటర్లు మోదీ కరిష్మా కారణంగా బీజేపీవైపే మొగ్గినట్టు ఫలితాల సరళి స్పష్టంగా చెబుతోంది. నిజానికి అధికార బీజేపీ ఎమ్మెల్యేల అసమర్థత, అధికారుల్లో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతిని రాష్ట్రంలో జనం అసహ్యించుకునే పరిస్థితి ఉంది! కానీ మోదీ మేనియా వీటన్నింటినీ చాలావరకు అధిగమించేసింది. గుజరాత్‌లో ఎప్పుడు బీజేపీ, కాంగ్రెస్ మధ్య సాగుతూ వచ్చిన పోరు కాస్తా ఆప్ అన్ని అస్త్రశస్త్రాలతో రంగంలోకి దిగడంతో ముక్కోణ పోరుగా మారిపోయింది. కేజ్రీవాల్ పార్టీ ప్రధానంగా చీల్చింది బీజేపీ వ్యతిరేక ఓటునే! అంటే కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకునే!! అంతిమంగా ఇది ప్రధాన ప్రతిపక్షానికి కోలుకోలేని దెబ్బగా, బీజేపీకి అనుకోని వరంగా పరిణమించింది. ఈ కారణంగానే కమలం పార్టీ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా రికార్డు స్థాయిలో 150 సీట్ల మార్కును దాటగలిగింది. ఏకంగా 53 శాతం ఓట్లు కొల్లగొట్టింది.

ఎన్నికల ప్రచారంలో కేజీవాల్ కూడా ఈ విషయంపై ఇంటెలిజెన్స్ రిపోర్టును ప్రస్తావించారు. అయితే, ప్రతికూల అంశాలపై బీజేపీ ముందుగానే మేల్కొంది. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎక్కడ ఏం చేయాలో అవన్నీ చేసుకుంటూ వచ్చింది. ప్రభుత్వ వ్యతిరేకత నుంచి అసమ్మతి దాకా అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకెళ్లింది. సామాజిక సమీకరణల నుంచి అభివృద్ధి ప్రాజెక్టుల దాకా ధ్యహాత్మకంగా చక్కదిద్దింది. అందుకే అసాధారణ విజయాన్ని సొంతం చేసుకుంది.

ఎన్నికలకు ముందు విజయ్ రూపానీని, ఆయన కేబినెట్ ను పక్కనపడేసిన బీజేపీ, అనూహ్యంగా భూపేంద్ర ప టేల్ కు పగ్గాలు కట్టబెట్టింది. తద్వారా ప్రభుత్వ వ్యతి రేకతకు చెక్ పెట్టడంతోపాటు, పటీదార్ వర్గంలో అసంతృప్తిని దూరంచేసింది. దీనికి ముందు కేంద్ర కేబినెట్లో ఓబీసీలకు సముచిత స్థానం కల్పించింది. గుజరాత్ ఓటర్లలో ఈ రెండు సామాజిక వర్గాలే కీలకం. మరోవైపు నాలుగోవంతు సిట్టింగ్‌లను పోటీకి దూరంగా ఉంచి ప్రజా వ్యతిరేకతను తగ్గించుకుంది. ఎన్నికల సమయంలో గెలుపుకు తగ్గట్టుగా వ్యూహాలు రచించి విజయాన్ని చేజిక్కించుకుంది.

# ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్ విజయం...

## బిజెపికి దక్కని మెజారిటీ...కాంగ్రెస్‌కు దక్కని స్థానాలు

ఇటీవల జరిగన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయ దుందుభి మోగించింది. 250 స్థానాలున్న ఎంసిడిలో మేజిక్ ఫిగర్ 126 స్థానాలకంటే ఎక్కువ సీట్లను ఆప్ కైవసం చేసుకుంది. ఏకంగా 134 స్థానాల్లో ఆప్ అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. ఒక దశలో గట్టిపోటీ ఇచ్చిన అధికార బీజేపీ 104 స్థానాలకే పరిమితమైంది. ఫలితంగా 15 ఏళ్ల బీజేపీ పాలనకు ఢిల్లీ ఓటర్లు చరమగీతం పాడారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రభావం నామమాత్రంగా మారింది. ఆ పార్టీ కేవలం 9 స్థానాల్లో గెలిచి సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. ముగ్గురు ఇండిపెండెట్లు గెలిచారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఈ నెల 4న పోలింగ్ జరగ్గా.. 50.47 శాతం ఓటింగ్ నమోదైంది. విడుదలైన ఫలితాల్లో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంసిడిలో అరంగేట్రం చేసి 15 ఏళ్ల బిజెపి జైత్రయాత్రకు బ్రేకులు వేసింది ఆప్. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ విజయధుందుబి మోగించింది. మొత్తం 250 స్థానాలకు గానూ అవసరమైన మెజారిటీ 126 కాగా.. 134 సీట్లు సాధించింది. మరోవైపు.. బీజేపీ 104 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 09 స్థానాలకే పరిమితమైంది. ఇతరులు 3 స్థానాలు గెలుపొందారు.



ఢిల్లీ ఎంసీడీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయంపై కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్. సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీలో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలనను కేజ్రీవాల్ కూకటివెళ్లతో పెకిలించారు. ఇప్పుడు ఎంసీడీలో బీజేపీ 15 ఏళ్ల పాలనకు తెరదించారు.

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ)లోని మొత్తం 250 వార్డులకు డిసెంబర్ 4న పోలింగ్ జరిగింది. 1349 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. 1958లో ఏర్పాటైన ఎంసీడీని 2012లో అప్పటి సీఎం షీలా దీక్షిత్ మూడు కార్పొరేషన్లుగా విభజించారు. తర్వాత తిరిగి 2022లో వాటిని విలీనం చేసి ఎంసీడీగా పునరుద్ధరించారు.

## త్రీడీ ప్రింటింగ్ పరిశ్రమకు హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్ నగరం త్రీడీ ప్రింటింగ్ పరిశ్రమకు హబ్‌గా మారనున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఆవ్టాక్ ఎక్స్‌పోలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం త్రీడీ ప్రింటింగ్, ఆడిటివ్ టెక్నాలజీ ఆవిష్కరణల రంగంపై ప్రధానంగా దృష్టి సారించిందని మంత్రి చెప్పారు. గతంలో విదేశాల్లో సాంకేతికతను ఇక్కడికి తీసుకువచ్చేవాళ్లమని, ప్రస్తుతం భారత్‌లో టెక్నాలజీని అభివృద్ధి చేసి విదేశాలకు అందించడానికి తాము కృషి చేస్తున్నామన్నారు. మెడికల్, ఇండస్ట్రీ రంగాల్లోనూ త్రీడీ ప్రింటింగ్ సాంకేతికతను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్, వైద్య పరికరాలు తదితర సదుపాయాల అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని మంత్రి తెలిపారు. స్టార్టప్‌లకు నూతన ఆవిష్కరణలకు పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రోత్సాహం ఇస్తోందని చెప్పారు. సీఎం కేసీఆర్ మద్దతు, సహకారంతో రాష్ట్రంలో టీ హబ్, వీ హబ్, టాస్క్ వంటి స్టార్టప్‌లతో సాంకేతిక వ్యవస్థ అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ స్టార్టప్ ఇటీవల వార్తల్లో నిలిచిందని, స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ త్రీడీ ప్రింటెడ్ ఇంజిన్‌తో కూడిన ఓ ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిందని మంత్రి గుర్తు చేశారు. దేశంలో తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగంగా అది గుర్తింపు పొందిందని చెప్పారు. వివిధ పరిశ్రమలు, పరిశోధన సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వాన్ని తమ పారిశ్రామిక భాగస్వామిగా చేసుకోవాలని మంత్రి కోరారు. పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రంలో మంచి అవకాశాలున్నాయన్నారు. అంతకముందు ఆవ్టాక్ ఎక్స్‌పోలో ప్రదర్శనకు ఉంచిన పలు త్రీడి ప్రింటింగ్ ఉత్పత్తులను కేటీఆర్ సందర్శించారు.




## ఆధునిక టెక్నాలజీ వాడకంలో తెలంగాణ ఫస్ట్



వివిధ రంగాల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ ఎప్పుడూ ముందంజలో ఉ ంటుందని మంత్రి కేటీ రామారావు అన్నారు. నూతన సాంకేతికత ఫలితాలను అందిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్కాటు చేసిన ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ ప్రస్థానం విజయవంతంగా సాగుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన 'వెబ్ 3.0'రెగ్యులేటరీ సాండ్ బాక్స్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఎమర్జింగ్ టెక్నాలజీలో 'బ్లాక్ చెయిన్' సాంకేతికత సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సులభతర జీవనానికి బాటలు వేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సాండ్ బాక్స్ ద్వారా స్థానిక, అంతర్జాతీయ సంస్థలు తమ ఉత్పత్తుల పనితీరును ప్రత్యక్షంగా పరీక్షించుకునేందుకు ఉపయోగపడుతుందని వెల్లడించారు. కాగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'వెబ్ 3.0'రెగ్యులేటర్ సాండ్ బాక్స్‌ను బెంగుళూరులో జరిగిన ఎట్ ఇండియా హ్యాకథాన్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ డైరెక్టర్ రమాదేవి లంకా ప్రారంభించారు.

# ఎర్రకోటపై గులాబీ జెండా రెపరెపలాడాలి...

## వచ్చే ఎన్నికల్లో అధికారం మనదే...కేసీఆర్




తెలంగాణలో పుట్టిన భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వచ్చే ఎన్నికల్లో అధికారాన్ని హస్తగతం చేసుకుని ఢిల్లీ ఎర్రకోటపై గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఈనెల 14వతేదీన ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు ఏర్పాటు చేస్తామన్నారు. దేశ పరివర్తన కోసమే బీఆర్ఎస్ అన్నారు. కర్నాటకలో జేడీఎస్ కు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. కుమారస్వామి కర్నాటక ముఖ్యమంత్రి కావాలన్నారు. రాబోయేది రైతు ప్రభుత్వమేనన్నారు. త్వరలోనే పార్టీ పాలసీలు, రైతు పాలసీ, జల విధానం రూపొందిస్తామన్నారు.

ఢిల్లీలో ఈసారి వచ్చేది రైతు ప్రభుత్వమే (అబ్ కీ బార్ కిసాన్ సర్కార్)' అనే నినాదంతో బిఆర్ఎస్ ముందుకు వెళ్తుంది. నూతన ఆలోచనలతో దేశంలో వినూత్న ప్రగతి ఒరవడిని సృష్టించడానికి నడుం బిగిస్తామని, రాజకీయాల్లో ప్రజలే గెలవాలనే విధానాలకు శ్రీకారం చుడతామని ఆయన చెప్పారు. స్థిర సంకల్పంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, ఎనిమిదేండ్లలోనే అద్భుత పురోగతితో దేశానికే మార్గనిర్దేశం చేసే స్థాయికి ఎదిగామని చెప్పారు. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో దేశంలో ఉత్తమ, గుణాత్మక మార్పు కోసం, ఉన్నత స్థాయికి చేరుకొనే ఆర్థిక పరిపుష్టి కోసం కొట్లాడుదామని పిలుపునిచ్చారు. ఒకప్పుడు ఎడారిగా ఉన్న తెలంగాణ ఎనిమిదేండ్లలోనే ఇంతగా మారితే.. రత్నగర్భగా ఉన్న మనదేశాన్ని ఎంతలా మార్చవచ్చో ఆలోచించాలని కోరారు. దేశమంతా సమానహక్కులతో పరిఢవిల్లాలని.. పాలనలో నియంతృత్వ ధోరణి పోయి సమాఖ్య స్ఫూర్తి కావాలని, స్వయంపాలన విధానం అమలు కావాలని, దళిత, బహుజన, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడతామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముహూర్తానికి కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక పత్రాలపై కేసీఆర్ సంతకం చేశారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి, నటుడు ప్రకాశ్‌రాజ్ ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ కండువాను కేసీఆర్ ధరించారు. అందరికీ కండువాలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశానికి కేసీఆర్ అధ్యక్షత వహించి, మాట్లాడారు.

ప్రజలు కేంద్రంలో తమ పార్టీకి అధికారమిస్తే.. రెండేళ్లలోనే దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం 24 గంటలూ విద్యుత్తును సరఫరా చేస్తామని ఏడాదికి 25 లక్షల కుటుంబాలకు దళితబంధును అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా, నూతన విధానాల రూపకల్పన కోసం మాజీ న్యాయమూర్తులు, ప్రముఖ ఆర్థిక, సామాజికవేత్తలు, మేధావులతో కసరత్తు కొనసాగుతోంది. ఈ నెల 14న దిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించుకుందాం. అక్కడి నుంచి అదే రోజు పార్టీ జాతీయ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. పార్టీ ముఖ్యులంతా 13వ తేదీ సాయంత్రానికి దిల్లీ చేరుకోవాలి. పార్టీ జాతీయ రాజకీయ ప్రస్థానం కర్ణాటకతోనే ప్రారంభమవుతుంది. వచ్చే ఎన్నికల్లో అక్కడ పోటీ చేస్తాం. జేడీఎస్ పార్టీకి మద్దతిచ్చి ప్రచారంలో పాల్గొంటాం. కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరిస్తాం. భగవంతుని కృపతో, మన పట్టుదలతో మరోసారి ఆయన సీఎం అవుతారనే విశ్వాసం ఉంది' అని కేసీఆర్ తెలిపారు.

# మోదీని దించడమే నా పని...కేసీఆర్

'తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంటున్నారని అది అంత సులువైన పని కాదని, మాఎమ్మెల్యేలను చీల్చే ప్రయత్నం చేస్తే వారిని జైల్లో వేసి తెలంగాణ సత్తా ఏమిటో మోదీకి రుచి చూపించామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ఎన్నో కలలతో సాధించుకున్న తెలంగాణపై కుట్రలు చేస్తే ప్రజలు ఎలా ఊరుకుంటారని పేర్కొన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేనితనంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఒక్కరమే బాగుపడితే చాలదని, దేశం కూడా బాగుపడాలని.. అందుకోసం తెలంగాణ తరఫున జాతీయ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా టీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని, జిల్లా సమీకృత కలెక్టరేట్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. కలెక్టరేట్‌లో పూజల అనంతరం కలెక్టర్ వెంకట్రావ్‌ను చాంబర్‌లోని సీట్లో కూర్చోబెట్టి అభినందించారు. తర్వాత ఎంవీఎస్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన బహిరంగసభలో మాట్లాడారు.

పాలమూరు జిల్లాను ఎప్పటికీ మరువలేను. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయాలని పనులు ప్రారంభిస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోంది. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇక్కడ సభ పెట్టి పాలమూరుకో హమ్ బనాయేంగే అన్నారు. అంతా పైన పటారం, లోన లొటారం. పాలమూరుకు మోదీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఫ్లోరైడ్ జిల్లా నల్లగొండ, కరువు జిల్లా పాలమూరు, ఎండిపోయిన జిల్లా రంగారెడ్డికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి నేను దండం పెట్టి చెప్పిన. 150 దరఖాస్తులు ఇచ్చి పరిష్కరించాలని కోరిన. ప్రధానంగా ఈ జిల్లాల్లో తాగు, సాగునీరు కోసం పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును తీసుకొచ్చాం. కానీ కేంద్రానికి కృష్ణా నది జలాల్లో తెలంగాణ రాష్ట్ర వాటా తేల్చేందుకు ఈ ఎనిమిదేళ్లు సరిపోలేదు. మనం తెలంగాణ రాష్ట్రం వచ్చాక అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాం. పాలమూరు పచ్చగా పంటల జిల్లాగా మారింది. ఒక్క పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికావాల్సి ఉంది. దీనికి కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vоume:12 December : 2022 Issue: 7



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


## ఆంధ్రప్రదేశ్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# విశాఖ, తిరుపతిలో పర్యటన



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆంధ్రప్రదేశ్ పర్యటన చేశారు. విశాఖలో జరిగిన నేవీ డే వేడుకల్లో పాల్గొన్నారు. తిరుపతి పర్యటనల్లో భాగంగా తిరుమలకు వెళ్ళి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఢిల్లీకి వెలుపల రాష్ట్రపతి ఆధ్వర్యంలో మొదటిసారిగా విశాఖపట్నంలో భారత నావికాదళం ఆధ్వర్యంలో ఆర్కే బీచ్‌లో నిర్వహించిన నేవీ డే వేడుకలకార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ, రానున్న 25 ఏళ్లలో భారతదేశం.. విశ్వగురువుగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రతి భారతీయుడి నరనరాల్లో సంస్కృతి, సంప్రదాయాలు ఇమిడి ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరుపుకుంటున్నామని, 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాలు చేసుకునే సమయంలో ప్రపంచంలో భారత్ మొదటి స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె ఆదివారం సాయంత్రం హాజరయ్యారు. అంతకు ముందు విజయవాడ నుంచి నేరుగా విశాఖ చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. నావికా దళపతి, అధికారులు, రాష్ట్ర మంత్రులు ఘనంగా స్వాగతం పలికారు. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన యుద్ధ విన్యాసాల్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిలకించారు. రాష్టంలో వివిధ ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సాయంత్రం 6.25కి తూర్పు నౌకాదళానికి చెందిన అనంతగిరి కేంద్రానికి చేరుకొని నేవీ డే రిసెప్షన్‌కు హాజరయ్యారు.

భారత రక్షణలో మహిళల పాత్ర ఎంతో ఉంది. భారత నావికాదళంలో వివిధ హోదాల్లో మహిళలు కూడా దేశ రక్షణలో పాలుపంచుకుంటున్నారు. 1971లో పాకిస్థాన్‌పై జరిగిన యుద్ధంలో విజయానికి గుర్తుగా ఏటా డిసెంబరు 4వ తేదీన నేవీ డే వేడుకలను జరుపుకుంటున్నాం. ఈ యుద్ధంలో అసువులు బాసిన యుద్ధ వీరులను మరోసారి గుర్తు చేసుకోవడం మన కర్తవ్యమన్నారు. వారి త్యాగాలను కీర్తిస్తూ.. ప్రతి తరానికి గుర్తు చేయడం మన బాధ్యత. మూడు వైపులా సముద్రం, ఒకవైపు పర్వతాలు కలిగిన మన దేశం.. మొదటి నుంచీ సముద్ర తీర దేశంగా ఉంది. సహజ సిద్ధంగా ఉన్న ఈ సముద్ర తీరం దేశాభివృద్ధికి ఎంతో కీలకం. తీర రక్షణలో భారత నేవీ ఎంతో కీలకపాత్ర పోషిస్తోంది. భారత నావికాదళం ఎంతో శక్తివంతమైనదే కాకుండా ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉంటోంది. భారత నూతన అభివృద్ధిలో నావికాదళం పాత్ర కీలకమైనదని త్రివిధ దళాధిపతిగా నాకు ఎంతో నమ్మకం ఉందన్నారు.

అలాగే రాష్ట్రంలో ప్రారంభిస్తున్న వివిధ ప్రాజెక్టులు దేశాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. దేశ ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ఈ ప్రాజెక్టులు ఉపయుక్తంగా ఉంటాయి. స్వదేశీ పరిజ్ఞానంతో కర్నూలు జిల్లాలో నిర్మించిన నేషనల్ ఓపెన్ ఎయిర్‌రేంజ్ (ఎన్‌వోఏఆర్)తో దేశ రక్షణలో మనం సిద్ధంగా ఉండేందుకు దోహదం చేయనుంది. ఇది దేశానికి మంచి ఆస్తిగా మారనుందన్నారు. దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఏకలవ్య పాఠశాలలు గిరిజనుల్లో విద్యావకాశాలు పెంపొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయి. రాష్ట్రంలో బుట్టాయగూడెం, చింతూరు, రాజవొమ్మంగి, గుమ్మలక్ష్మీపురంలో ప్రారంభిస్తున్న ఏకలవ్య పాఠశాలల వల్ల గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు గిరిజన ప్రజల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖతో పాటు రోడ్డు రవాణా, గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొత్తం 7 ప్రాజెక్టులకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలులో రక్షణ పరిశోధన, లేబరేటరీ డెవలప్‌మెంట్ (డీఆర్‌డీఎల్) నిర్మించిన నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్(ఎన్‌ఓఏఆర్)ను ప్రారంభించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో రూ.932 కోట్ల వ్యయంతో చేపట్టిన నాలుగు ప్రాజెక్టులను ప్రారంభించారు. అవి.. ఎన్‌హెచ్-340లో రాయచోటి నుంచి అంగళ్లు వరకు నిర్మించిన జాతీయ రహదారి, ఎన్‌హెచ్-205లో నిర్మించిన నాలుగు లేన్ల ఆర్‌వోబీతో పాటు ఎన్‌హెచ్-44లో కర్నూలు టౌన్‌లోని ఐటీసీ జంక్షన్‌లో ఆరు లేన్ల గ్రేడ్ సెపరేటెడ్ స్ట్రక్చర్, స్లిప్ రోడ్స్, డోన్ నగర శివారులోని కంబాలపాడు జంక్షన్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్స్, రహదారులు, ఎన్‌హెచ్-342లో ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి వరకు నిర్మించనున్న రహదారి




# వైజాగ్ టెక్ సమ్మిట్ 2023

పల్సస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16,17 తేదీలలో జరగబోయే వైజాగ్ టెక్ సమ్మిట్ 2023 విజయవంతం చేసేందుకు ఉద్దేశించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా భువనేశ్వర్‌లో పల్సస్ సీఈవో డా. గేదెల శ్రీనుబాబు ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో అనంతరం జరిగిన చర్చా కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ఇండస్ట్రీ ఆటోమేషన్ వైపు కంపెనీలను ఎలా మార్చుకోవచ్చో ప్రెజెంటేషన్ ద్వారా ఆయా రంగాలకు చెందిన నిపుణులు వివరించారు. ఐటీ, ఐటీ సేవలు, పారిశ్రామిక ప్రగతిలో మన గతాన్ని, వర్తమానాన్ని సూక్ష్మ పరిశీలన చేసిన ప్రముఖులు పారిశ్రామిక ప్రగతి భవిష్యత్తుకు సిద్ధం కావాలని డా. శ్రీనుబాబు గేదెల మార్గనిర్దేశనం చేశారు. ఇంటరాక్షన్ విత్ ఇంటిలిజెన్స్, నాలెడ్జ్ ట్రాన్స్ ఫార్మేషన్, కంప్యూటేషన్ అనుసరించడం ద్వారా ఇండస్ట్రీ ఆటోమేషన్ సాధ్యమవుతుందని, నూతన ఆవిష్కరణలు సరికొత్త దారి చూపుతాయని తెలియజేశారు.

హెల్త్ టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫైనాన్స్, ఫార్మా, బయో, ఇతర పారిశ్రామిక రంగాలకు టెక్నాలజీని అనుసంధానించడంపై ప్రధానంగా దృష్టి సారించిన వైజాగ్ టెక్ సమ్మిట్ 2023 భారతదేశంలో మొట్టమొదటిదని శ్రీనుబాబు తెలిపారు. 2023 ఫిబ్రవరి 16, 17 తేదీల్లో విశాఖపట్నంలో పల్సస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైజాగ్ టెక్ సమ్మిట్ 2023 పారిశ్రామిక ప్రగతికి సరికొత్త దారి చూపనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్ సమ్మిట్‌కి హాజరయ్యేందుకు ప్రధాన సంస్థల సీఈవోలు, ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు.

రోడ్ షో అనంతరం జరిగిన కార్యక్రమానికి ఒడిశా ఐటీ మంత్రి తుషార్ కాంతి బెహెరా, టాటా స్టీల్ మైనింగ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ కుమార్ సతిజా, మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ ఎం వేణుగోపాల్, కాన్సెంట్రిక్స్ వైస్ ప్రెసిడెంట్ హరీష్ భర్ద్వాజ్, తత్వా టెక్నాలజీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అయాస్కాంత మొహంతి, ఆస్ట్రల్ పైప్స్ కు చెందిన సుమన్ కుమార్ మొహపాత్ర, వేదాంతకు చెందిన యోగేష్ బొహ్రా తదితరులు పాల్గొన్నారు. ఇఫ్కోకు చెందిన

# తిరుమల ఆనంద నిలయం స్వర్ణమయం...




తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. శ్రీవారి ఆలయంలో ఆనంద నిలయం స్వర్ణమయం చేయాలని, అందుకు భక్తులు విరాళంగా ఇచ్చిన బంగారంతో తాపడం చేయించాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 23వ తేదీన బాలాలయం పనులు ప్రారంభం అవుతాయని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. అలాగే శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపైన కూడా పాలకమండలి చర్చించింది. జనవరి 2, 2023 నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం మొదలుకానుంది. 11వ తేదీ వరకు భక్తులను వైకుంఠ ద్వారా దర్శనానికి టీటీడీ అనుమతించనుంది.

అలాగే రెండో ఘాట్‌రోడ్‌లో రక్షణ గోడల నిర్మాణానికి రూ.9 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. తిరుమల బాలాజీ నగర్‌లో మౌలిక వసతులకు రూ.3.70 కోట్లు, తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.3.75 కోట్లు మంజూరు చేసినట్లు టీడీపీ వెల్లడించింది. టీటీడీ ఆస్పత్రుల్లో ఔషధాలు, సర్జికల్ పరికరాల కొనుగోలుకు రూ.2.86 కోట్లు వెచ్చించనున్నట్లు టీటీడీ పాలకమండలి తెలిపింది.

అలాగే తిరుమల శ్రీవారి ఆలయంలో విఐపీ బ్రేక్ దర్శన సమయం మారింది. ఉదయం 8 గంటలకు దర్శనం ప్రారంభమైంది. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా రాత్రిపూట వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉండే భక్తులకు ఉదయం త్వరగా స్వామి వారి దర్శనం కల్పించేందుకు టీటీడీ పాలకమండలి ఈ నిర్ణయం తీసుకుంది.

ముందురోజు రాత్రి నుండి వేచిఉండే భక్తులకు ఉదయం నుండి శ్రీవారి దర్శనానికి అనుమతించనున్నారు. వసతిపై వత్తిడి తగ్గుతుందని టీటీడీ అంచనా వేస్తోంది. శ్రీవాణి ట్రస్ట్ భక్తులకు తిరుపతి కౌంటర్ ప్రారంభమైంది. మాధవం అతిథి గృహంలో శ్రీవాణి భక్తులకు వసతి కల్పించనున్నారు.



# చికాగో లో.. ఆంధ్రా సాంస్కృతిక దినోత్సవ వేడుకలు



చికాగో ఆంధ్ర సంఘం వారు ఆంధ్ర సాంస్కృతిక దినోత్సవ వేడుకలు నేపర్విల్ ఎల్లోబాక్స్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ సుజాత అప్పలనేని, ఉపాధ్యక్షులు గౌరీశంకర్ అద్దంకి గారి సహకారంతో అధ్యక్షులు మాలతి దామరాజు గారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి 1200 మందికి పైగా విచ్చేసి వీక్షించారు. దసరా మరియు దీపావళి పండుగలు రెండూ ఒకేసారి ఒకేచోట జరిగినట్లుగా అందరూ ఆనందోత్సాహాలతో కలసి పాల్గొన్నారు. దీపప్రజ్వ లన, తరువాత ప్రార్ధనా గీతంతో మొదలయి నాణ్యత, నవ్యత, వినోదం కలగలసిన ఎన్నో మంచి కార్యక్రమాలు ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. చికాగో ఆంధ్ర ఫౌండేషన్ ద్వారా ఈ ఏడాదంతా నిర్వహించిన సేవా కార్యక్రమాలను, మును ముందు చేపడుతున్న ప్రాజెక్ట్ లను ఎగ్జెక్యుటివ్ డైరెక్టర్ రామకృష్ణ తాడేపల్లి వివరించారు. శివ పసుమర్తి, సంధ్య అప్పలనేని సమయోచితంగా వ్యాఖ్యానాన్నందించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మాన్ రాజా కృష్ణమూర్తి, స్టేట్ రెప్ జానెట్ యాంగ్-రోర్ విశేష ఆహ్వానితులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈనాటి సాంస్కృతిక కార్యక్రమాలను కల్చరల్ డైరెక్టర్స్ హరిణి మేడ, సమత పెద్దమారు, సవిత మునగ సమన్వయించగా అనూష బెస్త, శైలజ సప్ప సహకరించారు. దీపాలంకరణను శిరీష & శ్రీనివాస్ పద్యాల గారు చేసారు.

తమ విరాళాలతో సంస్థ అభ్యున్నతికి ఎంతో ప్రోత్సహిస్తున్న స్పాన్సర్ల సేవలను వివరిస్తూ జనరంజకమైన ప్రకటనలను కూర్చి రూపొందించిన చిత్రలహరి కార్యక్రమం వినూత్నంగా ఉండి ప్రేక్షకులచే నవ్వులపువ్వులు పూయిస్తూ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ట్రెజరర్ పావని కొత్తపల్లి సారధ్యంలో రామారావు కొత్తమాసు, లక్ష్మి అనుమలశెట్టి, కిరణ్మయి వంకాయలపాటి, శ్రీకృష్ణ మతుకుమల్లి, హేమంత్ తలపనేని, కిరణ్ ఆదిమూలం, శైలేష్ మద్ది, శ్రేయ అద్దంకి, ప్రసాద్ ముత్యాల, ప్రభాకర్ మల్లంపల్లి నిర్వహించారు. వెండర్ బూత్స్ ఏర్పాట్లను సెక్రెటరీ శ్వేత కొత్తపల్లి పర్యవేక్షించగా, స్టేజ్ అలంకరణలను, ఫోటో బూత్‌ను హిమబిందు బాలినేని ఏర్పాటుచేసారు. విజయ్ కొరపాటి, సురేశ్ ఐనపూడి ఆధ్వర్యంలో "బౌల్ ఓ బిర్యాని" వారు రుచికరంగా తయారు చేసిన విందు భోజనాన్ని సంఘ వ్యవస్థాపకులు, డైరెక్టర్లు, ఎంతోమంది వాలంటీర్లు కొసరికొసరి వడ్డించారు. శ్రీమతి విద్య సుసర్ల, డా శ్రీ విశ్వనాథం సుసర్ల వితరణతో సభ్యులంద రికీ తీపి మిఠాయిలు నింపిన పెట్టెలను అందజేసారు. ఈ సంవత్సరం నిర్వహించిన అన్ని కార్యక్రమాలకు సహకారాన్నం దించిన వారందరికీ అధ్యక్షులు మాలతి దామరాజు తన కృతజ్ఞతలను తెలుపగా, సెక్రెటరీ శ్వేత కొత్తపల్లి వందన సమర్పణ చేసారు.

భోజనానంతరం ఏర్పాటు చేసిన సంగీత విభావరిని స్థానిక గాయకులు మణి తెల్లాప్రగడ, రవి తోకల, అర్చన, సౌజన్య ప్రారంభించగా భారత్ నుంచి వచ్చిన యువ సినీ నేపద్య గాయకులు రేణుకుమార్, వైష్ణవి తమ గాత్రం గానంతో పాపులర్ బాణీలతో అలరించి మెప్పించారు. ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణ ప్రఖ్యాత సినీ సంగీత స్వరకర్త శ్రీ అనూప్ రూబెన్స్ గారి మ్యూజికల్ నైట్. ఇందులో సినీ నేపద్య గాయకులు ధనంజయ్, సాహితి చాగంటి, తెలుగు రాపర్ రోల్ రైడా వినిపించిన బాణీలు, జనరంజక గీతాలను పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. అనూప్ గారు చికాగో ఆంధ్ర సంఘం కోసం అప్పటికప్పుడు స్వరపరిచిన గీతం మరో విశేష ఆకర్షణగా నిలిచింది. స్వదేశ్ మీడియా నగేశ్ కంద్రేగుల ఈ కార్యక్రమానికి ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలనందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఉపాధ్యక్షులు గౌరీశంకర్ అద్దంకి, సెక్రెటరీ శ్వేత కొత్తపల్లి, ట్రెజరర్ పావని కొత్తపల్లి, జాయింట్ సెక్రెటరీ హరిణి మేడ, జాయింట్ ట్రెజరర్ రామారావు కొత్తమాసు, డైరెక్టర్లు సమత పెద్దమారు, ఉష కొత్త, సవిత మునగ, సుందరవల్లి మల్లాది, రామకృష్ణ తాడేపల్లి, విజయ్ కొరపాటి, మురళి రెడ్డివారి, ప్రభాకర్ మల్లంపల్లి, శ్రీనివాస్ పద్యాల, లక్ష్మినాగ్ సూరిభొట్ల, పూజిత నెట్టెం, సిద్ధార్ధ్ అనుమలశెట్టి, మరియు ఎంతోమంది

# టిఎజిసిఎ దీపావళి సంబరాలు




కొత్త తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చార్లెట్ ఏరియా (TAGCA) కమిటీ అధ్వర్యంలో దసరా దీపావళి సంబరాలు అత్యంత వైభవంగా, ఇంతకు ముందెన్నడు జరగని రీతిలో అత్యద్భుతంగా జరిగింది. 1000 మందికి పైగా తెలుగు వారు హాజరై దాదాపు పది గంటలపాటు సాగిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, అపై జరిగిన సంగీత విభావరిని కన్నుల విందుగా వీక్షించారు. నైట్ థియేటర్లో పసందైన కార్యక్రమాలతో చార్లెట్ నగరంలోని తెలుగు వారు ఈ వేడుకలని ఉత్సాహంగా ఎంజాయ్‌చేశారు. నైట్ దియేటర్ ప్రాంగణం అత్యద్భుతమైన అలంకారంతో ముస్తాబయ్యింది. ఆహ్వానితులకి ఏర్పాటు చేసిన సింహద్వారం, ఫోటో బూత్లు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. మధ్యాహ్నం చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మొదలై, రాత్రి తొమ్మిది గంటల వరకు నిరంతరాయంగా కొనసాగాయి. యువతకు రాష్ట్రపతి ప్రశంసా పత్రాలు అందజేసారు. ముఖ్యంగా తెలుగు సంగీత విభావరి అత్యంత మనోరంజకంగా సాగింది. మన తెలుగు ప్రముఖ గాయని గాయకులు మనో, గీతా మాధురి, శ్రీకృష్ణ, శ్రీకాంత్ మరియు శ్రుతి పాటలతోపాటు మెహర్ బ్యాండ్ చార్లెట్ తెలుగు ప్రజలని ఉర్రూతలూగించాయి. గాయనీ గాయకుల సంగీతంతో పాటు సాహిత్య అద్భుతమైన యాంకరింగ్ తో ఆకట్టుకుంది. టిఎజిసిఎ కార్యవర్గం గాయనీ గాయకులని, సంగీత బృందాన్ని ప్రత్యేకంగా సత్కరించింది. నృత్యగానాలతోపాటు పట్టుకుంటే కంచి పట్టు చీరలు, బంగారు మరియు వెండి రేఫల్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చార్లెట్ తెలుగు వారు అద్భుతమైన ఈ ఈవెంట్ ని కని విని ఎరుగని రీతిలో అత్యంత ఆడంబరంగా జరుపుకున్నారు.

# వివిధ నగరాల్లో నాట్స్ సేవా కార్యక్రమాలు

భాషే రమ్యం.. సేవే గమ్యం నినాదంతో ముందుకు వెళ్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ వివిధ నగరాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. చికాగోలో నిర్వహించిన థ్యాంక్స్ గివింగ్ బ్యాక్ కార్యక్రమానికి చక్కటి స్పందన లభించింది. చికాగో




నాట్స్ విభాగం చేపట్టిన ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది విద్యార్థులు మేముసైతం సమాజహితం కోసం అని స్పందించారు. థ్యాంక్స్ గివింగ్ బ్యాక్ ద్వారా వందలాది బట్టలు, బూట్లను సేకరించారు. ఇలా సేకరించిన వాటిని చికాగో శివారులోని అరోరాలో ఉన్న హెస్ద్ హౌస్ హోమ్ లెస్ షెల్టర్‌కు అందించారు. చికాగో నాట్స్ నాయకులు శ్రీహరీశ్ జమ్ము, నరేంద్ర కడియాల, వీర తక్కెళ్లపాటి లు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. నాట్స్ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు మూర్తి కొప్పాక, శ్రీనివాస్ అరసాడ, శ్రీనివాస్ బొప్పన, రవి శ్రీకాకుళం ఈ కార్యక్రమానికి చికాగో నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వీరితో పాటు నాట్స్ ఈసీ సభ్యులు మదన్ పాములపాటి వైస్ ప్రెసిడెంట్(సర్వీసెస్) , కృష్ణ నిమ్మలగడ్డ, లక్ష్మి బొజ్జ, బిందు వీధులముడి, రోజా శీలంశెట్టి, భారతీ పుట్టా తమ వంతు సహకారం అందించారు. నాట్స్ చికాగో చాప్టర్ వాలంటీర్లు సుమతి నెప్పలి, బిందు బాలినేని, ప్రతిభ, ప్రత్యూష, నవీన్ జరుగుల, వేణు కృష్ణార్దుల, శ్రీనివాస్ పిడికిటి, మహేష్ కాకరాల, పండు చెంగలశెట్టి, అంజయ్య వేలూరు, గోపాల్ రెడ్డి, రాజేష్ వీధులమూడి, సతీష్, వినోద్ బాలగురు, యజ్ఞేశ్, అరుల్ బాబు, శ్రేయాన్, అక్షిత, రుషిత, ఆరుష్ , ఆదిన్, వర్షిత్, కృష్ణఫణి, సంకీత్, నిరుక్త, నిత్య, సహస్ర, హన్సిక, అన్షిక, వేద, అనీష్ తదితరులు గివింగ్ బ్యాక్ కార్యక్రమంలో చురుకుగా వ్యవహారించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు నాట్స్ సేవా అవార్డులు అందించడం జరిగింది.

**హ్యూస్టన్‌లో నాట్స్ టెన్నీస్ టోర్నమెంట్**




తెలుగు వారి కోసం అమెరికాలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) తాజాగా బాల,బాలికలలో క్రీడా స్ఫూర్తిని రగిలించేందుకు టెన్నీస్ టోర్నమెంట్ నిర్వహించింది. నాట్స్ హ్యూస్టన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ సింగిల్స్ టెన్నీస్ టోర్నమెంట్‌కు మంచి స్పందన లభించింది. స్థానికంగా ఉండే తెలుగువారు ఈ టెన్నీస్ టోర్నమెంట్‌లో ఆడేందుకు ఉత్సాహంగా ముందుకొచ్చారు. నాట్స్ హ్యూస్టన్ సహ సమన్వయకర్త చంద్ర తెర్లీ నాట్స్ క్రీడా సమన్వయకర్త ఆదిత్య దామెర నేతృత్వంలో ఈ టోర్నమెంట్ జరిగింది. నాట్స్ హ్యూస్టన్ సమన్వయకర్త విజయ్ దొంతరాజు , నాట్స్ నాయకులు సునీల్ పాలేరు, సుమిత్ అరిగెపూడి, శ్రీనివాస్ కాకుమాను, వీరు కంకటాల, వంశీ తాతినేని తదితరులు ఈ టోర్నమెంట్ విజయానికి కృషి చేశారు. హ్యూస్టన్, గ్రేటర్ హ్యూస్టన్ ప్రాంతంలోని తెలుగువారందరికీ నాట్స్ ఎప్పుడూ వెన్నంటి ఉండి తమ సహాయ సహకారాలను అందిస్తుందని నాట్స్ బోర్డు సభ్యులు సునీల్ పాలేరు అన్నారు. చక్కటి సమన్వయంతో, క్రీడా స్ఫూర్తితో, ఎక్కడ ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చక్కగా ఈ పోటీలు నిర్వహించిన నాట్స్ హ్యూస్టన్ విభాగానికి నాట్స్ కేంద్ర కమిటీ సభ్యులు, కోశాధికారి హేమంత్ కొల్ల అభినందలు తెలిపారు. క్రీడా నైపుణ్యత ఆధారంగా బాలబాలికలకు రెండు విభాగాలు గా జరిగిన ఈ పోటీలకు ప్రతి విభాగంలోనూ ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న క్రీడాకారులకు నాట్స్ ట్రోఫీలను అందజేసి సత్కరించింది. తెలుగు వారిలో ఉత్సాహం నింపేందుకు ఇలాంటి టోర్నమెంట్స్ ఏర్పాటు చేయడంపై నాట్స్ చైర్ వుమన్ అరుణ గంటి, నాట్స్ ప్రెసిడెంట్ బాపయ్య చౌదరి(బాపు)నూతి నాట్స్ హ్యూస్టన్ విభాగాన్ని అభినందించారు.

**టాంపా బేలో నాట్స్ ఫుడ్ డ్రైవ్**




అమెరికాలో భాషే రమ్యం.. సేవే గమ్యం అంటూ ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ఫ్లోరిడాలో నిర్వహించిన ఫుడ్ డ్రైవ్‌కు మంచి స్పందన లభించింది. థ్యాంక్స్ గివింగ్ బ్యాక్‌లో భాగంగా టంపాబే నాట్స్ విభాగం చేపట్టిన ఫుడ్ డ్రైవ్‌లో నాట్స్ సభ్యులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. నాట్స్ పిలుపుకు స్పందించి దాదాపు 20 కుటుంబాలు ఈ ఫుడ్ డ్రైవ్ ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. తాజా పండ్లు, కూరగాయలు, వెన్న, పాలు, పాల ఉత్పత్తులు సేకరించారు. చిన్నారులు, మహిళలు అందరూ కలిసి ఈ ఫుడ్ డ్రైవ్‌లో పాల్గొని ఆహార ఉత్పత్తులను విరాళంగా అందించారు. మొత్తం 2500 పౌండ్ల ఆహారాన్ని సేకరించి టంపాలోని పేద పిల్లల ఆకలి తీర్చే హోప్ చిల్డ్రన్స్ హోమ్‌కు విరాళంగా అందించారు. దాదాపు 70 మంది పిల్లలకు ఆహారం సరిపోతుందని హోప్ చిల్డ్రన్స్ హోమ్ నిర్వాహకులు తెలిపారు. నాట్స్ కుటుంబసభ్యులు తమ పిల్లలతో కలిసి చేసిన ఈ ఫుడ్ డ్రైవ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శేఖర్ కోన, శివ చెన్నుపాటి, రాహుల్ చంద్ర గోనె, భాస్కర్ సోమంచి, అనిల్ అరెమండ, విజయ్ దల్లె, రమేష్ కొల్లి, ప్రసన్న కోట, రవి చౌదరి తదితరులు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నాట్స్ బోర్డు గౌరవ సభ్యులు డా. కొత్త శేఖరంతో పాటు మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండకు నాట్స్ టంపా బే విభాగం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. నాట్స్ బోర్డు వైస్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ బోర్డు డైరక్టర్ శ్రీనివాస్ మల్లాది, నాట్స్ వైస్ ప్రెసిడెంట్ (ఫైనాన్స్/మార్కెటింగ్) భాను ధూళిపాళ్ల, ప్రోగ్రామ్ నేషనల్ కో ఆర్డినేటర్ రాజేష్ కాండ్రు, జాయింట్ ట్రెజరర్ సుధీర్ మిక్కిలినేని, ప్రసాద్ ఆరికట్ల, సలహా కమిటీ సభ్యులు సురేష్ బొజ్జా, చాప్టర్ కోఆర్డినేటర్ సుమంత్ రామినేని, జాయింట్ కో ఆర్డినేటర్ విజయ్ కట్ట, కోర్ టీమ్ కమిటీ టీం సభ్యులు నవీన్ మేడికొండ, హరి మందవ, భావన దొప్పలపూడి, భార్గవ్ మాధవరెడ్డి, శ్రీనివాస్ బైరెడ్డి, శిరీష దొడ్డపనేని ఇతర క్రియాశీల వాలంటీర్లు ఈ ఫుడ్ డ్రైవ్ విజయవంతం చేయడానికి కృషి చేశారు. పేద పిల్లల కోసం చేపట్టిన ఈ ఫుడ్ డ్రైవ్ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి నాట్స్ చైర్ వుమెన్ అరుణ గంటి, నాట్స్ ప్రెసిడెంట్ బాపయ్య చౌదరి(బాపు) నూతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టీసీఎస్ఎస్ అధ్యక్షుడిగా గడప రమేశ్‌బాబు



సింగపూర్‌లోని తెలంగాణ కల్చరల్ సొసైటీ (టీసీఎస్ఎస్) నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నది. సింగపూర్‌లోని ఆర్య సమాజ్‌లో తొమ్మిదో వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా టీసీఎస్ఎస్ నూతన అధ్యక్షుడిగా గడప రమేశ్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీసీఎస్ఎస్ కార్యవర్గానికి నిర్వహిస్తున్న ఎన్నికల్లో రమేశ్ బాబు ప్యానల్ మినహా మరెవరూ పోటీలో నిలబడలేదు. దీంతో గడప రమేశ్ బాబు ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు వినయ్ కుమార్, ముద్రకోల నవీన్ ప్రకటించారు.

టీసీఎస్ఎస్ నూతన కార్యవర్గం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అధ్యక్షుడిగా గడప రమేష్ బాబు ఎన్నికవగా, ప్రధాన కార్యదర్శిగా బసిక ప్రశాంత్ రెడ్డి, కోశాధికారిగా జూలూరి సంతోష్ కుమార్, సంస్థాగత కార్యదర్శిగా కాసర్ల శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులుగా నల్ల భాస్కర్ గుప్త, గోనె నరేందర్ రెడ్డి, మిర్యాల సునీత రెడ్డి, దుర్గ ప్రసాద్ మంగలి, ప్రాంతీయ కార్యదర్శులుగా నంగునూరి వెంకట రమణ, బొందుగుల రాము, నడికట్ల భాస్కర్, రవి కృష్ణ విజ్జాపూర్, కార్యవర్గ సభ్యులుగా పెరుకు శివరామ్ ప్రసాద్, అనుపురం శ్రీనివాస్, బొడ్ల రోజారమణి, శివ ప్రసాద్ ఆవుల, శశిధర్ రెడ్డి, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, రాధికా రెడ్డి, సదానందం అందె, రవి చైతన్య మైసా, విజయ మోహన్ వెంగళ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా గడప రమేశ్ బాబు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వాసులకు సేవ చేసే అవకాశం లభించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గం సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నీలం మహేందర్, సొసైటీ సంస్థాగత అధ్యక్షుడు బండా మాధవ రెడ్డి, గర్రెపల్లి శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ చెన్నోజ్వల, గార్లపాటి లక్ష్మారెడ్డి, కొల్లూరి శ్రీధర్, గింజల సురేందర్ రెడ్డి, వినయ్ కుమార్ పెద్దపల్లి

# ఒమన్‌లో వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం




ఒమన్‌లో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణం ఇటీవల జరిగింది. దారసైత్‌లోని శ్రీకృష్ణ ఆలయంలో తిరుకల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట అర్చకుల బృందం ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు కనుల పండువలా సాగగా.. రెండువేల మంది హాజరయ్యారు. 'ఓం నమో నారసింహాయ' నామస్మరణతో గల్ఫ్ దేశం మార్మోగింది. యాదగిరిగుట్ట ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు నేతృత్వంలో మంగళగిరి నర్సింహామూర్తి అర్చకుల బృందం ఆధ్వర్యంలో తిరుకల్యాణం సాగింది. ఈ సందర్భంగా అర్చకులు సీఎం కేసీఆర్ చేపట్టిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి గురించి ప్రవాసీలకు వివరించి, స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఆలయ సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులను గల్ఫ్‌కు తీసుకువచ్చారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం.. వీధి అరుగు కార్యక్రమంలో పిలుపు




నేడు తెలుగు భాష ఎదుర్కొంటున్న క్లిష్టమైన పరిస్థితులను విశ్లేషించి, సమాధానాలు వెతకాలి. లేకపోతే వేరు పురుగు చెట్టను బలహీనపరిచినట్టు, నేటి సమస్యలు, భాషను బలహీనపరిచి భావితరాలను భాషకు దూరం చేసే అవకాశం ఉందని వీధి అరుగు కార్యక్రమం పేర్కొంది. విదేశాల్లో ఉన్న పిల్లలకు తెలుగు నేర్పించడం ఎలా? అనే అంశంపై వీధి అరుగు నార్వే వేదిక ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వేదికగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆమె ప్రసంగం ఎంతో ఆకట్టుకుంది. తెలుగు అక్షరాలు మహేశ్వరుని ఢమరుకం నుంచి ఎలా పుట్టాయో, పాణిని, అష్టాధ్యాయి నుంచి ఉదహరించి, ఉత్పత్తి స్థానము ఆధారంగా అక్షరాలను ఎలా వర్గీకరించాలో తెలిపారు. తెలుగు ఎలా రాయాలో చిట్కాలు చెప్పారు. తెలుగు ఎలా నేర్చుకోవాలో పాటల రూపంలో తెలిపారు. 15 దేశాల నుంచి తెలుగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తరిగోపుల వెంకటపతి, విజయ భాస్కర్, విక్రమ్ సుఖవాసి, డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్, మల్లేశ్వర్ రావు, తొట్టెంపూడి గణేశ్, తత్రా అప్పలనాయుడు, కామేశ్వర శర్మ, రామకృష్ణ ఉయ్యూరు, లక్ష్మణ్, అన్నపూర్ణ మహేంద్రా, వెంకట్, కామేశ్వర్ శర్మ, బాలాజీ యాదవ్, రవితేజ గుబ్బ తదితరులు పాల్గొన్నారు.

# టాంపాలో ఎన్‌టీఆర్ శతజయంతి




ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపా నగరంలో ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఏడాది పొడవునా అమెరికా అంతటా ఎన్‌టీఆర్ శతజయంతి నిర్వహించాలనే కార్యక్రమంలో భాగంగా ఫ్లోరిడాలో కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆహుతులు పేర్కొన్నారు. తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలలా ఖ్యాతిని చాటిన వ్యక్తి ఎన్టీ రామారావు అని వక్తలు కొనియాడారు. ఎన్నారై తెదేపా అమెరికా సమన్వయకర్త కోమటి జయరాం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహనకృష్ణ, తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్, నాట్స్ మాజీ ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాస్, మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ‘తానా’ ను ప్రశంసించిన హరీష్ రావు



తెలంగాణలోని సిద్దిపేటలో ‘తానా’ చైతన్య స్రవంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో 5 లక్షల రూపాయలు విలువైన పరికరాలను లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు. దీనిలో భాగంగా 15 మంది బాలికలకు సైకిళ్ల పంపిణీ చేశారు. అలాగే ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు బహుకరించారు. ఆరుగురు వికలాంగులకు మూడు చక్రాల బ్యాటరీ సైకిళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో తానా తదుపరి అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, తానా ఫౌండేషన్ ట్రస్టీలు రవి, సామినేని విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. తానా ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా ప్రశంసించారు.



# పేద విద్యార్థులకు సహాయం అందిస్తాం

తెలుగు పీపుల్ ఫౌండేషన్ 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూజెర్సీలోని జేపీ స్టీవెన్స్ హైస్కూల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు. ఇదే సమయంలో ఈ సంస్థ పలువురి నుంచి భారీ మొత్తంలో విరాళాలను సేకరించింది. విరాళాల రూపంలో వచ్చిన డబ్బును పేద విద్యార్థుల కోసం ఖర్చు చేయనున్నట్టు వెల్లడించింది. తెలుగు పీపుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు కృష్ణ కొత్త మాట్లాడారు. తమ ఫౌండేషన్ ద్వారా ఇంజనీరింగ్, మెడిసిన్, సీఏ వంటి ఉన్నత విద్యను అభ్యసించేందుకు పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు 325 మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను స్పాన్సర్ చేసినట్టు వెల్లడించారు. ఇందులో 125 మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వాళ్లే ఉన్నారన్నారు. ఇందులో కొంత మంది విద్యార్థులు మెడిసిన్, మరికొందరేమో ఐఐటీల్లో విద్యాభ్యాసం చేస్తున్నట్టు తెలిపారు. మరికొందరు చార్టర్డ్ అకౌంటెన్సీ చదువుతుండగా.. ఓ విద్యార్థి సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అవుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు స్పాన్సర్ల నుంచి దాదాపు 1,07,000 డాలర్లను తెలుగు పీపుల్ ఫౌండేషన్ విరాళాల రూపంలో సేకరించింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ప్రముఖ మిమిక్రీ కళాకారుడు రమేష్, కొరియోగ్రాఫర్లు ప్రజ్ఞ, రిహే, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. సంస్థ వ్యవస్థాపకుడు ప్రసాద్ కూనిశెట్టి, కన్వీనర్ అరవింద బోయపాటి, ఫండ్ రైసింగ్, ఫైనాన్స్ డైరెక్టర్ ప్రవీణ్ గూడూరు, సీత కొడవటిగంటి, లక్ష్మి మోపర్తి, ఇందిరా శ్రీరామ్ దీక్షిత్, ప్రసాద్ సింహాద్రి, శృతి నందూరి, అరవింద్, శ్రీషా గోరస, నిఖిల్ అయ్యర్, ప్రణవ్, శ్రీధర్ వైద్యనాథ, కార్తీక్ రామసుబ్రమణియన్ తదితరులు పాల్గొన్నారు.




# తానా ఫౌండేషన్ ఆదరణకు లభించిన అరుదైన గౌరవం

ప్రపంచ వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3 సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో దివ్యాంగులకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్న తానా ఫౌండేషన్ కు మరొక గొప్ప గుర్తింపు లభించింది.

గత కొన్ని సంవత్సరాలుగా తానా ఆదరణ కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలను దాతల సహాయంతో ట్రై సైకిల్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్, మూడు చక్రాల మోటారు వాహనాలను ,వీల్ ఛైర్స్ ను అవసరం అయిన వారికి లప్టోప్లను అందిస్తున్న తానా వారి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం TANA FOUNDATION ను బెస్ట్ NGO గా గుర్తింపుతో సన్మానించింది. వేదిక మీద శ్రీ రవి సామినేని మాట్లాడుతూ మాతృదేశం మీద మమకారంతో అమెరికా లో స్థిరపడిన తెలుగువారు అనేక సేవా కార్యక్రమాలకు కోట్లాది రూపాయలను తానా అధ్యక్షులు శ్రీ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ వెంకట రమణ గారి నేతృత్వంలో వికలాంగుల సహాయార్ధం అందిస్తున్నామని వివరించారు. తానా సేవలను అభినందిస్తూ తెలంగాణ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు తానా ఫౌండేషన్ సేవలను అంజయ్య చౌదరి లావు గారిని వెంకటరమణా యార్లగడ్డ గారిని ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవి సామినేని గారి సేవలను కొనియాడారు.తానా ఫౌండేషన్ ప్రతినిదిగా హాజరైన రవి సామినేని గారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. తానా ఫౌండేషన్ సేవలు మారుమూల గ్రామాల్లో ఉన్న దివ్యాంగులకు సైతం మనోధైర్యాన్ని కలిగి కలిగించే విధంగా ఉండాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి దివ్య దేవరాజా అన్నారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డైరెక్టర్ ఆఫ్ డిజేబుల్ వెల్ఫేర్ శ్రీమతి శైలజ గారు మరింత మెరుగైన సౌకర్యాలు వికలాంగులకు కల్పించడానికి తానా మరియు ఇతర ఎన్నారైల సహాయం మరింత అవసరమని అభ్యర్థించారు. వారి సేవలను కొనియాడారు




తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (TAL) బాలల దినోత్సవం



## బాలయ్య-అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ ప్రారంభం

బాలకృష్ణ నటిస్తున్న తాజా సినిమా హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. శ్రీలీల కీలక పాత్ర పోషిస్తోంది. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు కే. రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాతలు నవీన్ యెర్నేని, కిలారు సతీష్, శిరీష్ సంయుక్తంగా దర్శకుడికి స్క్రిప్ట్ అందించారు. ఓ పోరాట ఘట్టంతో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్లు చిత్ర బృందం స్పష్టత ఇచ్చింది. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కు వెంకట్ మాస్టర్ నేతృత్వం వహిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. వినూత్నమైన మాస్ యాక్షన్ కథతో తెరకెక్కుతున్న చిత్రమిది. బాలకృష్ణ సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్, కూర్పు : తమ్మిరాజు, ఛాయాగ్రహణం: సి.రామ్‌ప్రసాద్, ఫైట్స్: వి.వెంకట్, రచన దర్శకత్వం: అనిల్ రావిపూడి

## హిట్-3లో నాని

నేచురల్ స్టార్ నాని హిట్ 2 సినిమా క్లైమాక్స్‌లో అర్జున్ సకార్‌గా అతిథి పాత్రలో నటించి ఆశ్చర్యపరిచాడు. రూల్స్ ని పట్టించుకోని క్రూరమైన పోలీసు ఆఫీసర్ (అర్జున్ సర్కార్) క్యారెక్టర్ ఇంట్రడక్షన్ అభిమానులను థ్రిల్ చేసింది. మూవీ క్లైమాక్స్ లో ఇచ్చిన హింట్స్ ప్రకారం ఈ క్యారెక్టర్ వచ్చే ఏడాది ప్రారంభం కానున్న హిట్-3 మెయిన్ రోల్‌లో కొనసాగనున్నట్టు తెలుస్తోంది. హిట్-2 మూవీ రిలీజ్ అయ్యి మొదటి వీకెండ్ లోనే బ్రేక్ ఈవెన్‌ని దాటడంతో, సినిమాలో అతిథి పాత్రలో కనిపించిన నాని తన అర్జున్ సర్కార్ లుక్‌ని సోషల్ మీడియాలో రివీల్ చేశాడు. హిట్ 2ని సూపర్ హిట్ చేసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలుపుతూ అర్జున్ సర్కార్ లుక్‌తో ఉన్న పిక్‌ని పోస్ట్ చేశాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మల్టీస్టారర్ చిత్రం మూడో భాగాన్ని శైలేష్ కొలను డైరెక్ట్ చేయనున్నారు. నానికి చెందిన "వాల్‌పోస్టర్ సినిమా" ఈ మూవీని నిర్మిస్తోంది. నాని తన ప్రస్తుత ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాత వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో దీని షూటింగ్ ప్రారంభం కానున్నట్టు సమాచారం.





## మీనాక్షి చౌదరి కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు..!

సుశాంత్ హీరోగా వచ్చిన ఇచట వాహనములు నిలుపరాదు మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ మీనాక్షి చౌదరి మొదటి సినిమాతోనే అదరగొట్టేసింది. ఆ మూవీ క్రేజ్ తో మాస్ మహరాజ్ రవితేజతో ఖిలాడి ఛాన్స్ అందుకుంది మీనాక్షి. ఈ మూవీ ఫెయిల్ అయినా మీనాక్షి ప్లేస్‌కు ఇబ్బంది రాలేదు. ఇక లేటెస్ట్ గా హిట్ 2 లో నటించిన మీనాక్షి చౌదరి ఆ మూవీతో సూపర్ హిట్ అందుకుంది. కెరీర్ లో ఫస్ట్ కమర్షియల్ హిట్ అందుకున్న మీనాక్షి ప్రస్తుతం ఆ హిట్ జోష్ ని ఎంజాయ్ చేస్తుంది. అంతేకాదు అమ్మడికి వరుస వెంట క్రేజీ ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తుంది. మొదటి సినిమా ఇచట వాహనములు నిలుపరాదు ఖిలాడి హిట్ 2 ఇలా మూడు సినిమాల్లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటూ వచ్చిన మీనాక్షి చౌదరి టాలీవుడ్ లో మోస్ట్ బిజీ హీరోయిన్ అవుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. మీనాక్షి చౌదరి కోసం ఇప్పటికే దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారని తెలుస్తుంది. అందానికి అందం.. అభినయానికి అభినయం రెండు కలగలిసిన ముద్దుగుమ్మ మీనాక్షి రాబోయే రోజుల్లో యూత్ ఆడియన్స్ కి హాట్ ఫేవరెట్ హీరోయిన్ గా మారుతుందని అంటున్నారు. ఎలాగు మోడల్ కాబట్టి గ్లామర్ షో లో కూడా తన మార్క్ చూపించాలని ఫిక్స్ అయ్యింది మీనాక్షి. కొద్దిపాటి టాలెంట్.. ఆడియన్స్ ని మెప్పించే అందం ఉంటే దానికి కాస్త లక్ తోడైతే మాత్రం మీనాక్షి టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అయ్యే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. హిట్ 2 తర్వాత ఇప్పటికే రెండు భారీ సినిమాలకు సైన్ చేసినట్టు టాక్. వీటితో పాటుగా మరో మూవీ ఆఫర్ కూడా లైన్ లో ఉందని తెలుస్తుంది.

PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT

TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*





LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

Warm Welcome to
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



Corporate Office : # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

Call : +91 98666 67353

# ప్రకృతి నిలయం... ఫార్మ్ నేచురా




ప్లానెట్ గ్రీన్ సహజ వ్యవసాయం మరియు ప్రత్యామ్నాయ రియల్ ఎస్టేట్ విభాగాలలో కొత్త కోణాన్ని సృష్టించాలని ఆకాంక్షిస్తోంది. ఆనాటి వేద వ్యవసాయ పద్ధతులు, ఆకుపచ్చని పర్యావరణ-ని వాసాల సృష్టి ద్వారా ప్లానెట్ గ్రీన్ రియల్ ఎస్టేట్‌రంగంలో తనదైన శైలిని సృష్టిస్తోంది. నగరాల కుటుంబాలు ప్రకృతితో లోతైన సంబంధాన్ని పునరుద్ధరించడానికి తమ ప్రాజెక్టులు అవకాశం కల్పిస్తాయని కంపెనీ చెబుతోంది. ప్లానెట్ గ్రీన్ ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు లేదా నివాస ప్రాజెక్ట్‌లు కుటుంబాలకు ఆరోగ్యకరమైన మరియు సుసంపన్నమైన జీవనవిధానానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాయని చెబుతున్నారు. ప్లానెట్ గ్రీన్ యొక్క ఫార్మ్ నేచురా, ఫామ్‌ల్యాండ్ ప్రాజెక్ట్. రియల్ ఎస్టేట్ రంగంలో 15 సంవత్సరాల అనుభవజ్ఞుడైన రియల్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్ వినయ్ రామ్ ఈ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు.

ఫార్మ్ నేచురా హైదరాబాద్ టు శ్రీశైలం హైవే లో మహేశ్వరం సమీపంలో ఫామ్‌హౌస్ కల్చర్‌ను మీకు పరిచయం చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రాజెక్టు సమృద్ధిగా నీరు, సహజంగా పోషకాలు అధికంగా ఉండే నేల, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, వ్యవసాయానికి సులభంగా యాక్సెస్ వంటి వనరులతో కూడిన భూమిలో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయబడిరది. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థిరమైన వ్యవసాయం, పండ్ల తోటలతో అదనపు ఆదాయాన్ని కూడా మీరు సంపాదించవచ్చు. ఫామ్ హౌస్‌లో బస చేసి ప్రకృతి వాతావరణాన్ని మీరు సొంతం చేసుకోవచ్చు.

ఫార్మ్ నేచురా ప్రాజెక్ట్ లో ప్లాట్స్ వేరువేరు సైజస్ లో వ్యవసాయ భూములు అమ్మకానికి ఉన్నాయి. ఫార్మ్ నేచురాలో ఫామ్‌హౌస్‌ని కూడా సొంతం చేసుకోవచ్చు, ఈ ఫామ్ హౌస్ ద్వారా మీరు ప్రకృతితో సహజీవనం చేయవచ్చు. మెరుగైన వాతావరణం, ఆకుకూరలు మరియు ఉద్యానవనాలు, పక్షుల నివాసం వంటి వాటివి మీకు మనోల్లాసాన్ని కలిగించడంతో పాటు మీ జీవన విధానాన్ని మార్చే గేమ్ ఛేంజర్‌గా ఉంటుంది. ప్రకృతితో మమేకమై పనిచేయడం గొప్ప అనుభూతిని ఇస్తుంది. మీ శరీరానికి మనసుకి కావాల్సిన శక్తిని ప్రకృతి నుంచి సమకూర్చుకోండి

ఓపెన్ స్పేస్, చల్లని గాలులు మరియు మొక్కలు పరిసరాల్లో సుందరమైన వాతావరణం కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను తగ్గిస్తుంది మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రజలు ఆరోగ్యవంతమైన వాతావరణంలో ఉన్నప్పుడు వారి జీవన ప్రమాణం మరింత మెరుగ్గా ఉంటుంది. దీర్ఘకాలిక ప్రయోజనాలలో ఉత్పాదకత పెరగడం మరియు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గడం వంటివి పొందవచ్చు.

**ప్రాజెక్టు పరిసరాలు...**

- ఫార్మా సిటీ నుంచి 5 నిమిషాల డ్రైవ్,
- ముచ్చెర్ల ఐటీఆర్ సెజ్ నుంచి 5 నిమిషాలు
- తుక్కుగూడ ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి 15 నిమిషాల డ్రైవ్
- మహేశ్వరం ఐటీఆర్ సెజ్ నుంచి 10 నిమిషాలు

అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 20 నిమిషాల డ్రైవ్ ఇలా ఈ ప్రాజెక్టు అన్నింటికి సమీపంలోనే ఉన్నది. అలాగే వెంచర్ సమీపంలో రిసార్ట్‌లు గోల్ఫ్ క్లబ్‌లు, హార్డ్‌వేర్ పార్క్, ఐటీ పార్క్, అపెరల్ పార్క్ మరియు జ్యువెల్ పార్క్ ఉన్నాయి. ఫ్యాబ్ సిటీ నుంచి కూడా ప్రాజెక్టు ప్రాంతానికి 15 నిమిషాల్లో చేరుకోవచ్చు.

**ఇతర వివరాలకోసం సంప్రదించండి.**

**Contact:**
**PLANET GREEN**
2nd Floor, Regent Square Building,
Q-City Road Beside Heritage Fresh,
Gowlidoddi, Hyderabad
Mobile : 957 955 5666



# NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC Urban
43 years of Delivering Excellence

**12** block vibrant project

**3** blocks handover in 2 months

**7** blocks are handed over

**2** blocks possession in 8 months

Premium towers Blocks 9&10 with 3380sft exclusive 4 BHK towers with CORNER 4 flats per floor with super luxury sit out

**3 BHK -** 1535 sft
**4 BHK -** 2630, 3380 sft

**Very few units in few towers available**

| | |
|---|---|
| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities |
| Excellent Lobbies Wide Corridors | Clubhouse with Amenities |
| Lush Greens | Spacious Floor Plans |



**Low density and justified price is the Project USP**
**Budget range from 1.35 cr to 2.75 cr (3 & 4 BHK ONLY in the project)**

# NCC Park Square

NEAR SWAMY THEATRE, GUNTUR

Only 3 premium units are left
Ready to Move,
in Premium Project
in Guntur

**READY TO MOVE-IN**




Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: **91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**

RNI APTEL/ 2010 / 34498

Planet Green

The Exotic Lifestyle of 300+ Acres




Dates County
THE EXOTIC LIFESTYLE

Plots ranging from 200 sq. yds.
to 1000 sq. yds.

25-min drive from Hyderabad International Airport
15-min drive from Pharma City

Call +91 9555 700 900

marketing@planetgreen.co.in

thedatescounty.com